సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 26 జూలై 2024 పేజీలు 8

# పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలి

- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి....



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతోపాటు పాఠశాల అభివృద్ధికిక పోటీపడి బాధ్యతగా పనిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం బహదూర్‌పురా ఉమ్దా ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా పాఠశాలల్లో చేపట్టిన టాయిలెట్,ఫ్లోరింగ్,కలర పెయింటింగ్,నల్లాల ఫిట్టింగ్,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.


మిగతా 2లో


## ఎస్టీపీలు, ఎస్ఎన్డిపి పనుల్లో

# చిత్తశుద్ధి లేదు

### ఎస్టిపి పనులు తక్షణమే పూర్తి చేసి కుత్బుల్లాపూర్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి : ఆకుల సతీష్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బు ల్లాపూర్ పరిధిలో ఎస్టీపీలు, ఎస్ఎన్డిపి పనుల్లో చిత్తశుద్ధిలేదని ఆకుల సతీష్ ఆరోపించారు. గురువారం అయిన మీడియాతో మాట్లాడుతూ కుత్బు ల్లాపూర్ పరిధిలో ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ, గాయత్రి నగర్, పరికిచెరువు, శివానగర్, అంబెర్ చెరువు నందు ఎస్టిపిల నిర్మాణానికి శంకుస్థాపనకు ఉన్న సోయి పూర్తి చేయడంలో కుత్బుల్లాపూర్





మిగతా 2లో

## అంటు వ్యాధులు ప్రబలకుండా

# పటిష్ఠ చర్యలు చేపట్టాలి

### జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వర్షాకాలం నేపథ్యంలో ముంపు ముప్పుతో పాటు పరిసరాల పరిశుభ్రత విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అత్యంత పకడ్బందీగా పనులను చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి అన్నారు. అతి ప్రధానంగా అంటు వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జోన్ పరిధిలోని మల్కం చెరువు, శిల్పారామం రోడ్డు, కొత్తగూడ కూడలి, గచ్చిబౌలి, బయోడైవర్సిటీ

మిగతా 2లో

## డెంగ్యూ వ్యాధి నివారణకు

# కృషి చేయాలి

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృాఎషి చేయాలని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. డెంగ్యూ నివారణలో భాగంగా వాలంటీర్ గా గుర్తించిన విద్యార్థులకు ఫిల్మ్ క్లబ్ వెంకటేశ్వర కాలనీ లో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన

మిగతా 2లో

# పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలి

**మొదటి పేజీ తరువాయి :**పాఠశాల హెచ్ఎండబ్ల్యు ఏ.ద్వారా నీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల వెనుకవైపు చెత్త చెదారం ఉండడాన్ని గమనించి, పాఠశాల హెచ్.ఎం .పట్ల ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. వెంటనే చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల న్నారు. పాఠశాలలో హాజరు రిజిస్టర్‌ను పరిశీలిం చిరికార్డులు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పిల్లలలందరికి నోట్‌బుక్స్,టెక్స్ట్‌బుక్, యూనిఫా రంలు అందాయా లేదా అని అడిగితెలుసుకున్నారు. ఐ.ఎస్.ఎం.పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో ఏప్పటికప్పుడు డేటా అప్‌డేట్ చేయాలని డేటా ఏంట్రీ ఆపరేటర్‌ను ఆదేశించారు. పాఠశాలలోని ల్యాబ్,ఆరో సెంటర్ స్టోర్ రూమ్‌ను పరిశీలించి, అందులో ఉన్న స్క్రాప్‌ను తొలగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని భవిత సెంటర్‌ను పిల్లలతో,ముచ్చటించి వారి పేర్లను అడిగితెలుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,జిల్లా బి.సి.వెల్ఫేర్ అధికారి జి. ఆశన్న, డిప్యూటీ ఈ.ఓ. ఏ.సత్యవతి, డిప్యూటీ ఐ.ఓస్ ఖలీల్ ,డి.ఈ. రాజన్న,హెచ్.ఎం. మహ్మద్ రఫీ, తహసిల్దార్,ఏ.ఈ. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సంతాన సాఫల్య చికిత్సలకు పెరుగుతున్న ఆమోదం

- మహిళల్లో పెరుగుతున్న ఎగ్ ఫ్రీజింగ్
- పురుషుల సమస్యలపైనా సానుకూల చర్చ
- నేడు ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం,
- పదేళ్లు పూర్తిచేసుకున్న నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశం లోని ప్రముఖ సంతానోత్పత్తి కేంద్రాల్లో ఒకటైన నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ హైదరాబాద్ బంజారాహిల్స్ లో పదేళ్లు పూర్తిచేసుకుంది. ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం, మారుతున్న జీవనశైలి లాంటివి సంతానలేమి పెరగడానికి కారణమని ఫెర్టిలిటీ నిపుణులు చెబుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో సంతానోత్పత్తి చికిత్స కోసం 35 ఏళ్లు పైబడిన మహిళలు వస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సగటు వయస్సు 22-23 సంవత్సరాలే ఉండటం ఆందోళనకరంగా ఉంది. అయితే, గత దశాబ్దంలో పురుషులలో సంతానరాహిత్య సమస్యను అంగీకరించడంలో గణనీయమైన మార్పు కనిపిస్తోంది.తెలంగాణ లోనూ పురుషులు, మహిళల్లో సంతానరాహిత్యం పెరుగుతోంది. సంతానసాఫల్య రేటు రాష్ట్రంలో తగ్గుతోంది. ఒక్కో మహిళకు సగటున 2.1 మంది పిల్లలు ఉండాలి గానీ, 1.8 మంది ఉంటున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలో ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ లక్ష్మీ చిరుమామిళ్ల మాట్లాడుతూ. పదేళ్ల క్రితం కొంతమంది పురుషులలో వీర్యకణాల సంఖ్య తగ్గడం చూసేవాళ్లం. కానీ ఇప్పుడు ఇది తీవ్రంగా మారింది. పురుషుల్లో వీర్యకణాల నాణ్యత, పరిమాణం చాలా తక్కువగా ఉంటోంది. మహిళల్లో, అండం నాణ్యతలో తగ్గుదల గమనించినా, అడెనోమైయోసిస్ కేసులు కూడా ఉంటున్నాయి. ఇది పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం కలిగించే సమస్య. ఒక దశాబ్దం క్రితం, సమాజానికి భయపడి సంతానసాఫల్య చికిత్లకు అంతగా ముందుకు వచ్చేవారు కారు, ప్రజలను ఒప్పించలేకపోయేవాళ్లం. ఇప్పుడు మా వద్దకు వచ్చేవారిలో 30% మంది ఈ చికిత్సకు ఆమోదం తెలుపుతున్నారు. పదేళ్లతో పోలిస్తే ఇది మంచి మార్పు. గత పదేళ్లలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా అభివృఎద్ధి చెందింది. ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్ (పీజీటీఏ) లాంటి పరీక్షలను ఉపయోగించి ఇప్పుడు జన్యుపరమైన సమస్యలను పరీక్షించవచ్చు. పిండం ఎంపికలో డీఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆవిష్కరణలు ఐవీఎఫ్ సక్సెస్ రేట్ పెరగడానికి దోహదపడతాయి. సాంకేతిక పరిజ్ఞానంలో పురోగతి వల్ల సంతానసాఫల్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పిల్లలు పుట్టని జంటలకు కొత్త ఆశ, మెరుగైన ఫలితాలు వస్తున్నాయి. దాంతోపాటు.. క్రియో ప్రిజర్వేషన్ వల్ల ఇప్పుడు అండాలు, వీర్యం, పిండాలను కూడా సమర్థంగా నిల్వచేయగలుగుతున్నాం. దీనివల్ల ఎవరైనా కొంత వయసు తర్వాత పిల్లలు కావాలనుకున్నా అది సులభమే అవుతుందని వివరించారు. నోవా ఐవీఎఫ్లో మరో ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ హిమదీప్తి మాట్లాడుతూ,సంతానసాఫల్య చికిత్సలో సాంకేతికపరమైన అభివృ ఎద్ధి చాలా వచ్చింది. తమ జీవ గడియారం గురించి, సంతానసాఫల్యంలో దాని పాత్ర గురించి మహిళలకు అవగాహన పెరుగుతోంది. గడిచిన దశాబ్ద కాలంలో ఎగ్ ఫ్రీజింగ్ గురించి అడిగేవారి సంఖ్య ఎక్కువవుతోంది. ప్రస్తుతం సంవత్సరానికి 50 నంచి 100 మంది దీనికోసం అడిగేందుకు వస్తున్నారు. కొన్నేళ్ల క్రితం అస్సలు అడిగేవారే కారు. పిల్లలు తర్వాత కావాలనుకుంటే, తమ అండాలు, వీర్యం, లేదా పిండాలను కూడా ఫ్రీజ్ చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. **పురుషుల సంతానరాహిత్య అంగీకారంలో మార్పు :** సంతానరాహిత్య సమస్యలకు పరీక్షలు చేయించుకోవడంలో పురుషుల ఆలోచనా విధానం గణనీయంగా మారిందని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీలోని సంతానసాఫల్య నిపుణులు చెబుతున్నారు. ఒక దశాబ్దం క్రితం పురుషులు వీర్యం విశ్లేషణ చేయించుకోవడానికి వెనకాడేవారు. పురుషుల వల్ల కూడా సంతాన రాహిత్య సమస్యలు వస్తాయని గుర్తించడానికే ఇష్టపడేవారు కారు. కానీ ఇప్పుడు వీర్యం విశ్లేషణ విషయంలో పురుషులు ధైర్యంగా ముందుకొస్తున్నారు. తద్వారా పురుషుల సంతానసాఫల్య ఆరోగ్య ప్రాధాన్యాన్ని గుర్తిస్తున్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలలతో, సంతాన సాఫల్య చికిత్సలను అందించడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తున్న సమగ్ర సంతాన సాఫల్య చికిత్సా కేంద్రం.

# నేటి నుంచి భారత్ ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్

## - ఈ కాన్ఫరెన్స్ ఈనెల 28వ తేదీ వరకు.. - అపోలో హాస్పిటల్స్ కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్



హైదరాబాద్, జూలై 2024: గుండె సమస్యలపై అవగాహన కోసం భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ఈనెల 26 నుంచి28వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు అపోలో హాస్పిటల్స్ కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ వివరాలు వెల్లడించేందుకు హైదరాబాద్‌లోని అపోలో హాస్పిటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅపోలో హాస్పిటల్స్, కార్డియోవాస్కులర్ రీసెర్చ్ ఫౌండేషన్, (సీఆర్ఎఫ్) యూఎస్ఏతో కలిసి ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఈ మూడు రోజులు 'టీసీటీ ఇండియా 2024' భారతదేశపు ప్రీమియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ కాన్ఫరెన్స్ ను హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించనుందని చెప్పారు. దేశ, విదేశాల నుంచి కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లతో కూడిన 1200 మంది ప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. భారతదేశం నుంచి 100 మంది, విదేశాల నుంచి 30 మంది అధ్యాపకులు ఇంటర్వెన్షనల్ కార్డియాలజీలో తాజా పురోగతులు ప్రతినిధులకు తెలియజేయనున్నారని తెలిపారు. ఇది అతిపెద్ద ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టుల సదస్సు అన్నారు. దీనికి దేశ, విదేశాల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారన్నారు. గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొనేందుకు ఇంతవరకు అవసరమైన కార్డియాక్ సర్జరీకి అనేక ప్రత్యేక పద్ధతులు కలవన్నారు. ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రోగిని గాయం, అనారోగ్యం, మరణాల నుంచి కాపాడుతుందని తెలిపారు. గతంలో ధమనులు పూర్తిగా బ్లాక్ అయినప్పుడు తప్పనిసరిగా శస్త్రచికిత్స చేసేవారన్నారు. ఇప్పుడు బ్లాక్ అయిన ధమనులను క్లియర్ చేయడానికి ప్రత్యేక పద్ధతులు ఉన్నాయన్నారు. అలాంటి అనేక కొత్త పద్ధతులను ఈ సమావేశంలో ప్రదర్శించనున్నామని చెప్పారు. నిపుణులను ఒకచోట చేర్చే వేదిక ఇదన్నారు. ఈ వేదిక ద్వారా ప్రతినిధులు జ్ఞానాన్ని పొందవచ్చున్నారు. రోగులు త్వరగా కోలుకోవడానికి, అందరికి అందుబాటులో ఉండే తాజా పద్ధతులపై ప్రతినిధులకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... వాలంటీర్లుగా గుర్తించిన విద్యార్థులు తమ తమ కాలనీ లలో డెంగ్యూ వ్యాధి రాకుండా పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని పేర్కొన్నారు. ఇంట్లో, ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని మిత్రులకూ కాలనీవాసులకు అవగాహన కల్పించాలని మేయర్ సూచించారు.ఇంటిలో పురాతన కూలర్లు, టైర్లు, మొక్కల కుండీలో నీరు నిలవకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించే విధంగా కాలనీవాసులకు వాలంటీర్లు అవగాహన కల్పించాలని మేయర్ విద్యార్థులకు హిత బోధ చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా ప్రార్థన సమయంలో పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించాలన్నారు. నిలిచిన నీరులో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని నీరు నిల్వ కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో దోమల వ్యాప్తి నివారణకు జిహెచ్ఎంసి పెద్ద యెత్తున విస్తృఎత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని భావించి భావితరాల వారికి ముందస్తుగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు ప్రదర్శన ద్వారా వాలంటీర్లకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి సీనియర్ ఎంటమాలజీ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీపీలు, ఎస్ఎన్డిపి పనుల్లో చిత్తశుద్ధి లేదు



**మొదటి పేజీ తరువాయి :** ఎమ్మెల్యేకు ఎందుకు లేదన్నారు. శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయిన, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం, చిత్తశుద్ధి లేకపోవడం సుస్పష్టంగా కనిపిస్తుందన్నారు. నాలుగు ఎస్టీపీలు, మిగిలిన ఎస్ఎన్డిపి పనులు తక్షణమే పూర్తి చేయాలని, పనులు ప్రారంభించకపోవడంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కుత్బుల్లాపూర్ పరిధిలో మిగిలిన నాలుగు ఎస్టిపి లు, లింగం చెరువు నుంచి పరికి చెరువు వారికి నూతన ఎస్ఎన్డిపి పనులు, నిధులు కేటాయింపు పై ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఎష్టి సారించాలని కోరారు. పనుల నిర్లక్ష్యానికి కారకులైన అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లపై తగిన చర్య తీసుకుని మిగిలిన ఎస్టిపి పనులు తక్షణమే పూర్తి చేసి కుత్బుల్లాపూర్ ప్రజలకు చెరువులో కాలువల నందు మురికినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించి పూర్తి చేసి వర్షాకాలంలో ప్రజలు ప్రతి సంవత్సరం ఎదుర్కొనే వరదల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్ గౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా

# పటిష్ఠ చర్యలు చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి :** ప్రాంతాలలో అధికారులతో కలిసి జెడ్ సి ఉపేందర్రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా వరద నీరు నిలిచే ప్రాంతాలను, సెంట్రల్ మీడియాలో పచ్చదనం, నూతన మ్యాన్ హోల్స్, పారిశుద్ధ్య చర్యలను ఆయన పరిశీలించారు. అనంతరం జడ్సీ మాట్లాడుతూ వరద నీరు అధికంగా నిలిచే ప్రాంతాలలో నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రెండు ప్రాంతాలలో అంతర్గత ట్యాంకుల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. ఐటీ ప్రాంతమైనందున సెంట్రల్ మీడియాలో పచ్చదనాన్ని మరింతగా పెంపొందించాలని , కొత్త రకం మొక్కలతో మరింత ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని జడ్సీ ఆదేశించారు. మురుగు నీరు నిలకుండా చర్యలు చేపట్టాలని, రోజు వారీ పారిశుద్ధ్య పనులు పూర్తయిన వెంటనే వ్యర్థాలు, చెత్తను తరలించాలని, రహదారుల పక్కన ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకూడదన్నారు. వర్షాకాలం ముగిసే వరకు ఆయా విభాగాలు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్, ప్రజారోగ్యానికి ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్రెడ్డి ఆదేశించారు. సిబ్బంది పనితీరును అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించాలని, విధులలో ఎటువంటి నిర్లక్ష్యం , అలసత్వం వహించకుండా చూడాలన్నారు. జోన్ పరిధిలోని ప్రధాన కూడళ్లని పరిశుభ్రతకు కేరాఫ్గా నిలవాలని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, విక్రం, ఈఈ శ్రీనివాస్, డీఈ శిరీష, వైద్యాధికారి డాక్టర్ నగేష్, డిప్యూటీ ఈఈలు, ఏఈలు ఉన్నారు.

# ఆగస్టు 9న మాదిగల చలో ఢిల్లీ

- చలో ఢిల్లీ – చలో మాదిగ పోస్టర్ ఆవిష్కరణ
- ఆగస్టు 1,2 తేదీలలో ఎమ్మెల్యేలకు కరపత్రాల అందజేత
- ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాదిగల వర్గీకరణ పట్ల బిజెపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రానున్న ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహిస్తున్న మాదిగల మహా ధర్నాకు భారీ ఎత్తున మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ అధ్యక్షులు గెల్వన్న, మంచాల యాదగిరి తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు.. అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఎస్సీ వర్గీకరణ పూర్తి చేస్తామని గత పది ఏండ్లుగా బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని ఆవేదన చెందారు. జనాభాలో 80 శాతం ఉన్న మాదిగలు విద్యా, ఉద్యోగ, సంక్షేమ,రాజకీయ రంగాలలో తీవ్ర అన్యాయం ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం నాన్చుడు ధోరణి వీడి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు నాయకత్వం వహిస్తానన్న కేసీఆర్ తమను మోసం చేశాడని గుర్తు చేశారు. 2004లో సుప్రీంకోర్టు మాదిగలను ఏబిసిడిలుగా వర్గీకరించాలంటే పార్లమెంటులో చట్టం చేయాలని ప్రకటించిన విషయం కేంద్రానికి తెలియనిది కాదని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రిగా ఉన్న మాదిగలకు ఒరిగింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. అసమర్థ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. పార్టీలకు అతీతంగా ఈ మహా ధర్నాలో ఎంపీలు, రాజ్యసభ సభ్యులు, పార్టీల అధ్యక్షులు పాల్గొని తమకు మద్దతు తెలపాలని కోరారు. చంద్రబాబు సైతం తమకు సహకరించి కలిసొచ్చే పార్టీలు చేయి కలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ప్రధాని మోడీ మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఎన్నికల్లో ఎస్సీల వర్గీకరణకు ఇచ్చేనా హామీని గుర్తు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రానున్న ఆగస్టు 1,2 తేదీలలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను కలిసి మాదిగల మహా ధర్నా కరపత్రాలను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా మాదిగల మహా ధర్నా పోస్టర్, కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు చిన్న గళ్ళ యాదగిరి,శ్రీనివాస్ ముక్కోటి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజా సంక్షేమం స్పష్టంగా కనపడుతున్నాయి

### సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, : ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమం, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా కనపడుతున్నాయి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టీ విక్రమార్క చేతుల మీదుగా ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ 2,91,191కోట్లతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ఉందని అన్నారు. అదేవిధంగా ఆర్భాటపు అంకెలు కాదు, వాస్తవపు లెక్కల బడ్జెట్ అని సత్యం శ్రీరంగం తెలియజేసారు. ఈ బడ్జెట్లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 72,659 కోట్లు, ఆరు గ్యారెంటీల కోసం గృహజ్యోతికి 2418 కోట్లు, మహాలక్ష్మి ఉచిత రవాణా కోసం 723 కోట్లు, పంచాయతీ రాజ్ కి 29816 కోట్లు, హైదరాబాద్ సిటీ అభివృద్ధి కి 10,000 కోట్లు, రేవంత్ రెడ్డి గారి ఆకాంక్షల మేరకే మూసీ అభివృద్ధి కి 1500 కోట్లు కేటాయించడం జరిగింది అని చెప్పారు. కేవలం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసమే ఎస్సీ సంక్షేమం 33124కోట్లు, ఎస్టీ సంక్షేమం 17056కోట్లు, మైనారిటీ సంక్షేమం 3003కోట్లు, బీసీ సంక్షేమం 9200 కోట్లు మొత్తం 62,383కోట్లు కేటాయించడం జరిగింది అని అన్నారు. కేంద్రం వివక్ష గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్యతెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలాఈ బడ్జెట్ ను రూపొందించారు అని అన్నారు.



## బదిలీపై వెళ్తున్న డీజీఎం సరితను సన్మానించిన కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :జలమండలి డి జి ఎం సరిత ఉద్యోగరీత్యా మీర్పేట్ కార్పొరేషన్ కు బదిలీ కావడం ఈ ప్రాంత వాసులకు చాలా బాధాకరమని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒక ప్రాంతం నుండి ఒక ప్రాంతానికి బదిలీ కావడం సహజమని ఆయన అన్నారు. బదిలీ అయిన సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఎల్బీనగర్ ప్రాంతంలో జలమండలి డిజిఎంగా ప్రజలకు సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. మీర్పేట్ లో సైతం ఆయా ప్రాంతాల వారికి మంచి సేవలు అందించి మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏ. ఈ పవిత్ర, రాజు కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రోహిత్, కరుణ్ కుమార్, నరేందర్, ఉమేష్,గౌస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక : సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అమ్మ వారి దయతో రాష్టం సుభిక్షంగా ఉండాలి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. ఆషాఢమాసం బోనాల ఉత్సవాల సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోని పలు అమ్మ వార్ల ఆలయాలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగల్లో ఒక్కటైన బోనాల పండుగను రాష్ట్రంలో వర్షాలు కురిసి, తెలంగాణ అంత పాడి పంటలతో కళకళలాడాలని, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. అమ్మవారిని వేడుకున్నట్టు, అమ్మవార్ల కృపా కటాక్షంతో ప్రజలంతా సంతోషముతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము మనోజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# రంగవల్లులు





రంగవల్లులు మన తెలుగు సంస్కృతికి ప్రతీకలు. ఏదో ఒక ముగ్గువేసి సరిపెట్టుకునే ఈ యాంత్రిక ఉరుకులు పరుగులు రోజుల్లో గుమ్మం ముందు ఇలా గ ణేశుని ముగ్గుతో తన భక్తిని చాటుకుంది 'శృతి'**–ముషీరాబాద్,మేజర్న్యూస్**

## ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం బ్రేక్ ది టెస్ట్ ట్యూబ్ బ్రేక్ ది టాబూ అవగాహన ప్రచారం ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఒయాసిస్ ఫెర్టిలిటీ, గురువారం తన అన్ని కేంద్రాలలో బ్రేక్ ది టెస్ట్ ట్యూబ్ బ్రేక్ ది టాబూ అనే అద్భుతమైన అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్)తో అనుబంధించబడిన సామాజిక కళంకాలను సవాలు చేయడం, సహాయక పునరుత్పత్తి సాంకేతికతల (ఆర్ట్) యొక్క పురోగతి మరియు భద్రత గురించి అవగాహనను ప్రోత్సహించడం ఈ చొరవ లక్ష్యం. బ్రేక్ ది టెస్ట్ ట్యూబ్ బ్రేక్ ది టాబూ ప్రచారం అనేది సామాజిక అవగాహనలు తరచుగా ఐవిఎఫ్ని అసహజమైన, తక్కువ కాన్సెప్ట్ రూపంగా లేబుల్ చేసే అవగాహనలో పాతుకుపోయింది. అలాంటి అభిప్రాయాలు వ్యక్తులు, జంటలు తమకు అవసరమైన సంతానోత్పత్తి సహాయాన్ని కోరకుండా నిరుత్సాహపరుస్తాయి. ఒయాసిస్ ఫెర్టిలిటీ ఈ అపోహలను తొలగించడానికి కట్టుబడి ఉంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ కో–ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు మాట్లాడుతూ ఐవిఎఫ్ అనేది టెస్ట్ ట్యూబ్ బేబీ కంటే చాలా ఎక్కువ. గత 50 ఏళ్లలో, ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్ (ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్) వంటి వివిధ శాస్త్రీయ పద్ధతులను కలుపుకొని ఆర్ట్ అద్భుతంగా అభివృద్ధి చెందింది. పీజీటీ), ఎండోమెట్రియల్ రిసెప్టివిటీ అర్రే (ఏర) ఈ పురోగతులు ఐవిఎఫ్ ఇతర గర్భధారణ పద్ధతి వలె సహజంగా, సురక్షితంగా ఉండేలా చూస్తాయి. భారతదేశంలో మహిళల ఆరోగ్యంలో, ముఖ్యంగా నివారణ సంరక్షణ, ముందస్తు సలహాల విషయంలో క్లిష్టమైన అంతరాలను పరిష్కరించడానికి. మేము డాక్టర్–సమీక్షించిన గర్భధారణ సంరక్షణ సమాచారంతో మొదటిసారి తల్లులకు అధికారం కల్పిస్తాము, గర్భధారణ ప్రమాదాలను తగ్గించడం, తల్లి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తుంది, అని ఆమె పేర్కొన్నారు. సామాజిక నిషేధాలను అధిగమించడానికి, సంతానోత్పత్తి చికిత్సను పొందేందుకు వ్యక్తులను మరింత ప్రోత్సహించడానికి, ఒయాసిస్ ఫెర్టిలిటీ హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, పూణేలో విస్తరించి ఉన్న వారి అన్ని కేంద్రాలలో జూలై 25 మరియు 28 మధ్య స్పాట్ ఐవిఎఫ్ బుకింగ్లపై ప్రత్యేక 15% తగ్గింపును అందిస్తోంది. విజయవాడ, విశాఖ పట్నం, చెన్నై, వడోదర, రా య్పూర్, రాంచీ, భువనేశ్వర్ మరి యు తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక మహా రాష్ట్ర లోని ఇతర పట్టణాలు. ఈ ఆఫర్లో అవసరమైన అన్ని మందులు ఉంటాయి.

PUBLIC NOTICE
IN THE COURT OF HON'BLE
THE II ADDL.CHIEF JUDGE,
CITY CIVIL COURTAT:
HYDERABAD
O.S.No. 293 OF 2024

Between:
Smt. SampadaGajre, W/o. Sri. R.V. Krishna Murthy,D/o. Late. Sri. Arvind Gajre @ Arvind Gajare, Aged about 49 Years, Occ: Advocate, R/o. H. No. 4-5-765/766, Near Health League, Badichawdi, Hyderabad - 500 027. ...Plaintiff

AND

1. The Greater Hyderabad Municipal Corporation, Rep.by its Commissioner, Tankbund, Hyderabad.
2. The Tahsildar, Nampally Mandal, Hyderabad
3. All Concern ... Defendants

To
Whomsoever it may concern.
This is to inform General Public that theabovePlaintiff filed the above suit for Declaration of Legal Heir that Plaintiff isthe only legal heir of Late. Sri. Arvind Gajare @ Arvind GajreFatherof Plaintiffdied on 12.02.2006.Any person or persons having any objection in the matter he/she/they may appear before the above court on 20.08.2024 at 10.30 AM and put forth his/her/their claims/objections. Failing which the matter will be proceed as per law.

//By order of the court//
Sri A. Sanjay
Y. Shailarchana
Advocates,Hyderabad

# బిసిలకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

- బడ్జెట్‌లో బిసిల ఊసే లేదు
- బిసిలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మొత్తం బడ్జెట్‌లో బీసీలకు నిరాశనే మిగిల్చిందని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2లక్షల 91 వేల 159 కోట్లు కెటాయించారు కానీ రాష్ట్రంలో 55 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 9వేల 2 వందల కోట్ల రూపాయలు కెటాయించడం బీసీల దురదృష్టకరమన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో, కార్పొరేషన్ పదవులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వలేదని ఆయన వాపోయారు. ఎన్నికల సమయంలో బీసీల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీకి బీసీలు గుర్తుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై కపట ప్రేమ ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా కామారెడ్డి డిక్లరేషన్ హామీని మరిచి పోయారన్నారు. జనగణనలో బీసీ కుల గణన చేయడంలో విఫలమైందని అజయ్‌కుమార్ యాదవ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మండలం పరిధిలోని కూకట్పల్లి డివిజన్(పార్ట్), వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 28 మంది లబ్ధిదారులకు ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నలబై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యలయంలో చెక్కుల రూపేణా అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 28 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృఎక్పథంతో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకు అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్; మన పరిసర ప్రాంతాల్లు పరిశుభ్రంగా వుంచుకోవటం ద్వారా దోమల భాద కొంతవరకు తగ్గించవచ్చని టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ ఎంసీ కమిషనర్ సూచన మేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రతి ప్రైవేటు, గవర్నమెంట్ స్కూలుకాలేజీ లలో దోమకాటు వ్యాధుల పై అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు ఇచ్చిన సంగతి తెల్సిందే. ఈ సందర్భంగా గురువారం ఖైరతాబాద్ డివిజన్లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల( చింతల్ బస్తీ) లో అవగాహన కార్యక్రమం నివహించారు. దోమల నుండి రోగాలు మలేరియా, డెంగ్యూ, చికెన్ గూనియ, దోమ కాటు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, రోగాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవాలన్నారు. వారానికి ఒకసారి మన ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, మన చుట్టూ ఉన్న వాళ్లను కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన, కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ -17, ఏఎంఓహెచ్-17, డీపీఓ, ఏఎంసీ, సిఓలు, కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు ,ఎంటమాలజి ఫీల్డ్ అసిస్టెంట్లు , అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ లు, సీనియర్ ఎంటమాలజిస్ట్ లు పాల్గొన్నారు

## చందానగర్ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో

# ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ లోని మల్ బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యువలరీ షో ( విశిష్ట ఆభరణాల ప్రదర్శన) ను సినీ నటి శరణ్య ప్రదీప్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకు చందానగర్ మల్ బార్ షావులో ఈ విశిష్ట ఆభరణాల ప్రదర్శనను పసిడి ప్రియుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతిరత్నాభరణాలను ఉంచనున్నట్లు చెప్పారు.అద్వితీయమైన కళానైపుణ్యతతో ఆభరణాలు ఆకట్టుకుంటున్నాయన్నారు.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ఫైన్ ధృఎవీకరించిన వజ్రాభరణాలు, వివాహాది శుభకార్యాల కోసం ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగి ఉండి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మహిళల మనస్సును దోచుకుంటాయని నటి శిరీష చెప్పారు. 22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జీరో శాతం తగ్గింపును పొందే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్ బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామి అభిషేక బ్రహ్మచారిని సత్కరించిన యువ చేతలన వ్యవస్థాపక అధ్యక్షులు రోహిత్‌సింగ్ పలువురు ప్రతినిధులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః సకల జనుల క్షేమం,ప్రపంచ శాంతియే ధ్యేయంగా భాగ్యనగర్ పరిధిలోని పద్మారావునగర్‌లోగల కంచి కామకోటి శంకరాచార్యజీ స్కందగిరి మఠంల ఆగస్టు,11,12,13వ తేదిల్లో నిర్వహించబడే శ్రీవిద్యాకోటి కుంకుమార్చన మహాయజ్ఞంను నిర్వహించేందుకు కాశీ క్షేత్రంనుంచి నగరానికి విచ్చేసిన స్వామి అభిషేక్ బ్రహ్మచారి స్వామివారిని, అఖిల పక్ష గోరక్షా మంచ్ జాతీయ అధ్యక్షులు ఠాకూర్ జైపాల్‌సింగ్ నాయల్,రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, బి.జె.పి.నేత మురళీధర్‌రావు, మాజీ ఏమ్మెల్సీ రామచంద్రారావు, లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్, ఆల్ ఇండియా జూన్ మైనార్టీ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముఖేష్ చౌహాన్,బి.జె.పి. ఐటి.సెల్ కన్వీనర్ జస్వంత్ జోటా, రామ్‌గోపాల్‌సింగ్, రోహిత్ సింగ్, తదితరులు కల్సి స్వామివారికి ప్రత్యేకంగా గోమాత మెమోంటోను అందజేసి,వారినుంచి తగిన ఆశీస్సులు తీసుకున్నారు.

## డ్రగ్స్ -మత్తు పదార్ధాలను నిర్మూలిద్దాం-భావితరాలకు బాటలువేద్దాం-ప్రజానాట్యమండలి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః విద్యార్థులు,యువత డ్రగ్స్ మత్తు పదార్ధాలకు దూరంగా ఉండి,మంచి మార్గంలో మంచి అలవాట్లతో భావితరాలకు బాటలు వేయాలని భారత అభ్యుదయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేదవేందర్ అన్నారు. బుధవారం జియాగూడ దుర్గానగర్‌లోని భారత అభ్యుద య పాఠశాలలో ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు కూడా వదలకుండా చాక్లెట్ల రూపంలో డ్రగ్స్‌ను అంటిస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, ఇలాంటి వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్,నాయకుడు శ్రీశైలం, లావణ్య,సురేష్,స్కూల్ టీచర్లు జి.ఎస్. అజయ్‌కుమారి,కిషన్‌జీ, అంబుజ్‌పురానిక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా బస్తీలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం మూసాపేటలోని పలు అమ్మవారి ఆలయాలను స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, చున్ను పాషా, తూము సంతోష్ , నయీామ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెల రోజుల్లో 345 మొబైల్ ఫోన్లు స్వాధీనం

## బాధితులకు అందజేసిన పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చోరీకి గురైన సెల్ఫోన్లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిసిపిక్రైమ్స్ కె.నరసింహ పర్యవేక్షణలో ఐటి సెల్, సామాజిక బృాఎందం సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఇఐఆర్) పోర్టల్ను ఉపయోగించి 30 రోజుల్లో 345 మొబైల్ పరికరాలను విజయవంతంగా రికవరీ చేసింది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ గురువారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ కె.నరసింహ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మొబైల్ ఫోన్లు కీలకమని, ఎన్నో ముఖ్యమైన సమాచారం, జ్ఞాపకాలను కలిగి ఉంటారన్నారు. పోలీసులు రికవరీలో పట్టుదలతో ఉండాలని సూచించారు. దొంగిలించబడిన మొబైల్లు దుర్వినియోగం కాకుండా నిరోధించడానికి, పోగొట్టుకున్న మొబైల్ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్కు లేదా పోర్టల్ కి నివేదించాలని డీసీపీ సూచించారు. విజయవంతంగా మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న ఏసీపీ క్రైమ్స్ కళింగరావు, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్, ఐటీ సెల్ బృాఎందాన్ని డీసీపీ క్రైమ్స్ అభినందించారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు అందుకున్నవారు సంతోషంతో కృాఎతజ్ఞతలు తెలిపారు.సెల్ఫోన్లు పోగొట్టుకున్న వారు ఎన్సీఆర్పీ పోర్టల్లో కాని, 1930 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

## దేశం పురోగతివైపు ప్రయాణించాలంటే మహిళలు స్వశక్తితో ఎదిగాలి : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

### కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఇందిరా రెడ్డి ఎన్నిక

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : మహిళలు స్వశక్తితో ఎదిగినప్పుడే ఆయా కుటుంబాలతో పాటు దేశం పురోగతివైపు ప్రయాణిస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన ఇందిరా రెడ్డిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉంటూ సంఘం అభివృాఎద్ధికి కృాఎషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ పట్టణ మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు పద్మా గౌడ్, కార్యదర్శి సత్యవాణి, సంయుక్త కార్యదర్శి కుర్షీదా, కోశాధికారి శ్యామల,



డైరెక్టర్లు అనిత, ఎం.పద్మ, ఆసియా, లావణ్య, కల్పన, లలిత, మంగ, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్నగర్ ప్రభుత్వ పాఠశాలలో జపనీస్ టీకా కార్యక్రమం

### పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

### వర్షాకాలంలో ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ అవసరం : కార్పొరేటర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం జపనీస్ ఏన్సెఫలైటిస్ వ్యాక్సిన్ టీకా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని వర్షాకాలంలో ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ మార్పుల మూలంగా ఏర్పడే వైరస్ల నియంత్రణకు విద్యార్దులకు వ్యాక్సిన్ టీకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ వైరస్ అనేది డెంగ్యూ, ఎల్లో ఫీవర్, వెస్ట్ నైల్ వైరస్లకు సంబందించిన ఫ్లేవి వైరస్, ఇది దోమల ద్వారా వ్యాపిస్తుందని, జపనీస్ ఎన్సెఫాలిటిస వ్యాక్సిన్ అనేది వైరస్ల నుంచి రక్షించే టీకా అని, 9 నెలల నుంచి 15 సంవత్సరాలు నిండిన వారికిఈయొక్క టీ వ్యాక్సిన్ టీకాను ఇస్తారని, దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టి జ్వరాలు ప్రభావితం కాకుండా చూడాలని, దోమల ఆవాసాలను గుర్తించి వాటిని తొలగించే విధానం, పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, దొమ తెరాల వాడకంపై ఈ సందర్భంగా విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సాహెబ్నగర్ డాక్టర్ మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్, రాధాకృష్ణారెడ్డి, నాయకులు రాజ్కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సాకుతో పార్టీలు మారి ప్రజలను మోసం చేస్తున్నారు

### బిజెపి నేత కుమార్ యాదవ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్ పిజెఆర్ నగర్ కాలనీ లో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కేశవరావు బిజెపి నాయకుల తో కలిసి బస్తి పర్యటన చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం స్థానికులతో కలిసి అక్రమ మంచినీటి కనెక్షన్లు తొలగించాలని వాటర్ వర్క్స డీజీఎం నాగ ప్రియ ని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు పర్యటనలు తప్ప పరిష్కారం చేయట్లేదు అన్నారు. అభివృాఎద్ధి సాకుతో పార్టీలు మారి పబ్బం గడుపుకోవడం తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. అలాగే ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఎన్టీఆర్ నగర్, దత్తాత్రేయ కాలనీ తదితర కాలనీలలో కాసుల కి కక్కుర్తి పడి వాటర్ వర్క్ సిబ్బంది అదనపు అక్రమ మంచినీటి కనెక్షన్లను ఇవ్వడం వలన అందరికీ సరిపడా నీళ్లు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే అక్రమ కనెక్షన్లను తొలగించి సమృా



ఎద్ధిగా నీళ్లను అందించాలని డీజీఎం కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. భవిష్యత్తులో మళ్లీ పునరావృాఎత్తం కాకుండా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ లైన్ల మరమ్మత్తులను కూడా వెంటనే చేపట్టి ప్రజలకు డ్రైనేజీ సమస్య ఉపశమనం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజు, శ్రీనివాస్, రఘు, శివాజీ, కవిత, అనిత, సురే,ష్ రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు..

# మాదాపూర్లో రేవ్ పార్టీ

### పోలీసులు అదువులో 14 మంది యువకులు, ఆరుగురు యువతులు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్లో రేవ్ పార్టీ కలకలం రేవుతోంది. సైబర్ టవర్స్ సమీపంలోని ఓ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీ నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న తెలంగాణ టాస్క్ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. మొత్తం 14 మంది యువకులు, ఆరుగురు మహిళలను పోలీసులు అదువులోకి తీసుకున్నారు. ఈ రేవ్ పార్టీని ఐదుగురు నిర్వహించారని.. వారిపై కేసు నమోదు చేశారు. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఇందులో కొందరు డ్రగ్స్ సేవించినట్లుగా కూడా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేవ్ పార్టీలో ఒక గ్రాము కొకైన్, రెండు గ్రాముల ఎండీఎంఏ, 0.84 గ్రాముల ఓజీ ఖుష్, ఇతర మాదకద్రవ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బేగంపేట ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగరాజు అనే వ్యక్తితోపాటు, మరో రియల్ ఎస్టేట్ వ్యక్తి సాయి కుమార్, పలువురు బీటెక్ స్టూడెంట్స్ కలిసి ఈ ఈవెంట్ ప్రమోటర్ కిషోర్ ను అదువులోకి తీసుకున్నట్లుగా పోలీసులు తెలిపారు.

## బోనాల జాతరకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి యూత్ సభ్యలతో కలిసి ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందను అలాగే ఎమ్మెల్సీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి నిజాంపేట్ లో ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలకు అలాగే సోమవారం జరిగే రాజీవ్ గృాఎహకల్పలో తొట్టెలు వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ వేడుకలు అని, భక్తికి భక్తి ఆరోగ్యానికి ఆరోగ్యం బోనాలు పండుగ అని తెలిపారు. బోనాల సందర్భంగా ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దశరథ్, ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## పైనీరు ముత్యాలమ్మ దేవాలయం ఘనంగా ఘటాల ఊరేగింపు



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం సాయంత్రం ఘనంగా ఘటాల ఊరేగింపు జరిగింది. ఆలయ అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నరసింహ రావు, వెంకటాచలం ముదిరాజ్ ఆధ్వర్యంలో బహదూర్ మల్లన్న స్వామి దేవాలయం వద్ద నుండి ప్రారంభమై కామాటిపు రా, మహారాజ్ మీదుగా దేవాలయానికి చేరుకుంది అనంతరం అక్కడ ఘట ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు వివిధ సాంస్కృాఎతిక కార్యక్రమాలు కళాకారులచే నిర్వహించబడిన నృాఎత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి

# హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించడంపై హర్షం

- కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగర సమగ్రాభివృాఎద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు కేటాయించడంపై సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, పాతబస్తీ మెట్రో రైల్ జేఏసీ నేత ఈ.టి. నరసింహ హర్షం వ్యక్తం చేసారు. ఇందులో శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ విస్తరణకు రూ. 100 కోట్లు, మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ కు రూ. 1500 కోట్లు, రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్ కు రూ.1525 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్ కు రూ. 200 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రూ. 500 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స కు రూ. 3,385 కోట్లు, హైడ్రా కు రూ. 200 కోట్లు కేటాయించడంతోపాటు హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు రాష్ట్ర బడ్జెట్ లో రూ.500 కోట్లు కేటాయించడం శుభపరిణామం అని తెలిపారు. కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేసి పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా చెర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాతబస్తీ మెట్రో రైల్ విస్తరణకు బడ్జెట్ లో నిధులు కేటాయించి, పనులు చేపట్టాక పాతబస్తీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. పాతనగరం అభివృాఎద్ధిని కాంక్షిస్తూ కేటాయించిన మెట్రో రైల్ నిధులను తక్షణమే విడుదల చేసి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి, ఏడాదిలోపు పూర్తి చేసి, పాతబస్తీ ప్రజలకు మెట్రో రైల్ సేవలను అందుబాటులోకి తీసుకరావాలని ఈ.టి. నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం సభ్యులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ నందు అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ మరియు అభివృాఎద్ధి సమావేశం లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) లను మర్యాద పూర్వకంగా కలుసుకున్న తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఎంబీసీ కులాల స్థితి గతులు తెలుసుకొని వారి యొక్క డిమాండ్స్ మరియు వారి జీవన శైలిని ప్రభుత్వం దృాఎష్టికి తీసుకెళ్లి వారికీ సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం తెలంగాణ వీరభద్రీయ(వీరముష్టి) కేంద్ర సంఘం అధ్యక్షుడులు కాటపల్లి . వీరాస్వామి , ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య , కోశాధికారి కాటపల్లి రవికుమార్ , కార్యదర్శి కడెం జంగయ్య , జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి , అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్) చెవ్వ చిత్తరంజన్ మరియు చింతల్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి గంగాధర్ , లు ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) కు శాలువతో సన్మానం చేసి కేంద్ర కమిటీ గోల్డెన్ జూబ్లీ సావనీర్ వీర విజయం సంచికను అందచేశారు.

## పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు దక్కుతాయి : వడ్డేపల్లి రాజేశ్వర రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సీనియర్ నాయకులు వీరమల్ల కేశవరావు నియమితులైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కేశవరావుని శాలువతో సత్కరించారు. తదనంతరం వారు మాట్లాడుతూ ఓబీసీల అభ్యున్నతో పాటుపడుతూ పార్టీ యొక్క పటిష్టతకు అందరం కృాఎషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు దానబోయిన నర్సింగరావు, దుర్గా ప్రసాద్ రావు, శంకర్ రెడ్డి, ఫణి కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

## 27న శనివార శ్రీ కంతమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మన్సురాబాద్ శ్రీ కంతమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలను 27వ తేదీ శనివారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు మన్సురాబాద్ గౌడ సహకారం సంఘం అధ్యక్షులు, కంతమహేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి శ్రీధర్ గౌడ్ తెలిపారు. బోనాల పండుగను పురస్కరించుకొని ఆలయ వద్ద భక్తులకు అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. పరిసర కాలనీల గౌడ కులస్తులు,మన్సురాబాద్ గౌడ కుల సభ్యులు పెద్ద సంఖ్యలో స్వామివారికి బోనాలు సమర్పించి స్వామివారి కృాఎపకు పాత్రులు కావాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి,మదుయాష్కి గౌడ్ జిహెచ్ఎంసి బిజెపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి,చింతల అరుణ సురేందర్ యాదవ్ పలు రాజకీయ ప్రముఖులు హాజరవుతున్నట్లు శ్రీధర్ తెలిపారు.

# భాగ్యశ్రీలో నూతన కలెక్షన్స్ ఆవిష్కరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో నీ జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో నూతనంగా నెలకొల్పిన భాగ్యశ్రీ జ్యువెలర్స్లో ఆషాడ మాసం సందర్భంగా ప్రత్యేక కలెక్షన్స్ను ప్రదర్శిస్తున్నట్లు భాగ్యశ్రీ జ్యువెలర్స్ అధినేత రోహిత్ గుప్తా తెలిపారు. గురువారం స్టోర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బంగారు, వజ్రాభరణాలను ప్రదర్శించారు. ఆషాడం మాసం సందర్భంగా బ్రైడల్వేర్తో పాటు వెడ్డింగ్ కలెక్షన్ను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొన్నటి బడ్జెట్లో బంగారం, వెండిపై సుంకాన్ని తగ్గించడం మంచి పరిణామమని చాలా మంది వినియోగదారులు బంగారాన్ని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు సుంకం తగ్గడం వల్ల చాందిపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన అన్నారు.

# వేడుక




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎ. పద్మచారీ హనారరీ ఛైర్మన్ జన్మదిన వేడుకలు జరిగాయి . అలుపెరుగని-పోరాట యోధుడు పద్మాచారి దశాబ్ద కాలంగా తెలంగాణ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షులుగా పద్మాచారి ఉద్యోగులకు చేసిన సేవలు మరువలేనివి. ఏ చిరు ఉద్యోగికి ఆపద వచ్చిన ఆపద్బాంధవుడిలా ముందుండి సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడే యోధుడు. రెండు సంవత్సరాల క్రితమే పద్మాచారి పదవీ విరమణ పొందారు . ఉద్యోగులందరూ మరలా పద్మాచారి ని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు . పద్మాచారి 62 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాసబ్ ట్యాంక్ లో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ మెస్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో శ్రీ మఠం రవీందక్రుమార్ తెలంగాణ ఉద్యోగుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొతలాపూర్ గ్రామం లో జన్మించిన పద్మచారి గారు విద్యార్థి దశ నుండి సామజిక స్పృాఎహ కలిగి ఉన్నారు. ఎక్కడ అన్యాయం అనిపించినా న్యాయం జరిగే వరకు పట్టు పట్టి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే తత్వం ఉన్నవాడు...అని కీర్తించాడు

## ఆధ్యాత్మిక సాధనపై శిక్షణ...



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ఆధ్యాత్మిక విశ్వగురువు సైంటిఫిక్ సెయింట్ గురు విశ్వస్ఫూర్తి ఆశీస్సులతో విశ్వగురు పౌర్ణమిని పురస్కరించుకుని స్ఫూర్తి కుటుంబం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రస్థాన సాధన, ఉచితాసన, ప్రాణాయామ,ధ్యాన సాధన శిక్షణ కార్యక్రమాలు మూడురోజుల పాటు నిర్వహించారు. ప్రఖ్యాత రచయిత్రి (స్ఫూర్తి కుటుంబసభ్యులు) శైలజామిత్ర హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ధ్యానం పట్ల ఆధ్యాత్మికత, మానవతీయలపై ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శైలజామిత్రను ఆత్మీయంగా సత్కరించారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : జగజ్జనని జగన్మాత ఎల్ల లోకాలనేలుతున్న ఆదిపరాశక్తి ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి లోని గ్రామ దేవత ఏడు గుడిల శ్రీ పోచమ్మ తల్లి ఆలయం నందు నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో అమ్మవారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి ఒడిబియ్యం బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాజేశ్వరరావు దంపతులను ఆశీర్వదించి, ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీర్వాదంతో ప్రతి ఏటా కుటుంబ సమేతంగా బోనం సమర్పించడం జరుగుతుందని అన్నారు.దేశ ప్రజలందరూ కూడ సుఖసంతోషాలతో ఆనందంగా ఆరోగ్యకరంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది అని తెలియజేశారు.

# కథక్ అంజుబాబుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దేశ సమగ్రత అభివృఎద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని కెనడా మాంట్రియల్ సిటీ కన్సులేట్ జనరల్ డా. జానీస్ మార్బీయ అన్నారు. భారతదేశం అభివృఎద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకెళుతున్నదని ప్రశంశించారు. బుధవారం న్యూఢిల్లీ లోని హోటల్ సామ్రాట్ లో అమెరికా మేరీల్యాండ్ కు చెందిన సౌత్ వెస్టన్ అమెరికన్ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. భారతదేశం నుంచి వివిధ రంగాల్లో దశాబ్దాలుగా విశేష కృఎషి చేస్తున్న ప్రముఖులను గుర్తించి గౌరవ డాక్టరేట్, యూనివర్సిటీ మెడల్ ప్రదానం చేసి అభినందించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ జానీస్ మార్బీయ మాట్లాడుతూ భారతదేశంలో ప్రతిభా సంపదకు కొదవలేదన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ గజల్ గాయని పద్మశ్రీ పెనాజ్ మసాని మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీ ప్రత్యేకంగా భారతీయ ప్రతిభ ను గుర్తించి గౌరవించే సంప్రదాయం స్ఫూర్తినిస్తున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేపాల్ కన్సులేట్ జనరల్ ఎం.జయ ప్రకాష్ శర్మ, యూనివర్సిటీ ట్రస్టీ డా. కె.ఎల్. కంజు, ఎనర్జీ ఇంటర్నేషనల్ చైర్మన్ లయన్ డా.గౌరవ్ గుప్తా, సీనియర్ జర్నలిస్ట్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. కథక్ నాట్య రంగంలో ఐదు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న నాట్య గురు ఎర్రంశెట్టి అంజుబాబు ను గౌరవ డాక్టరేట్, గోల్డ్ మెడల్ తో సత్కరించారు. గౌరవ డాక్టరేట్ స్వీకరించిన వారిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన సీనియర్ పాత్రికేయులు శాఖమూరు శ్రీనివాస్ ప్రసాద్, తమిళనాడు నుంచి శాస్త్రవేత్త కె. రాధాకృఎషన్, ముంబై నుంచి ప్రొఫెసర్ ఎల్. మీనాక్షి, ఢిల్లీ నుంచి జెమాలజిస్టి కాంచన బెనర్జీ తదితరులు ఉన్నారు. అలాగే ఇండియా లో జాతీయ మీడియా లో సేవలు అందిస్తున్న పాత్రికేయులు అభినవ్ చతుర్వేది (ముంబై టైమ్స్), ప్రియాంక రాయ్ (ఇండియా టివి), రిచా శర్మ (ఇండియా టుడే), అంజలి ముద్గల్ (ఇండియా న్యూస్), టివి నటుడు నశీర్ అబ్దుల్లా లను యూనివర్సిటీ ఎక్స్ లెన్స్ పురస్కారాలతో సన్మానించారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆషాడ బోనాల వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మహంకాళి దేవాలయంతో పాటు అన్ని అమ్మవారి దేవాలయాల ప్రాంగణాలను పరిశీలించారు. చెత్తచెదారం లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. గుంతలుగా ఉన్న చోట్ల ట్రాక్టర్ బ్లేడ్‌తో లేవలింగ్ చే యించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. బోనాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు కారింగుల రాజుగౌడ్, అశోక్‌గౌడ్, కొయ్యడ వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 15 ఏళ్లలోపు పిల్లలందరికి వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించాలి : ప్రధానోపాధ్యాయులు అజమోహినుద్దీన్



జవహర్ నగర్,మేజర్‌న్యూస్ః 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికి మెదడువాపు నివారణకు జపనీస్ ఎన్సెఫాలిటిస్ వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించాలని జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజమోహినుద్దీన్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. జవహర్ నగర్ ప్రభుత్వ వైద్యురాలు సుష్మ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెదడు వాపు టీకా వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులందరూ టీకా వేసుకోవాలన్నారు. డాక్టర్ సుష్మ మాట్లాడుతూ..ఇంటింటికి తిరుగుతూ 15 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలను గుర్తించి జపనీస్ ఎన్సెఫాలిటిస్ అనే టీకాను వేస్తామని తెలిపారు. పట్టణంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, మదర్సాలలోని పిల్లలకు కూడా వేయిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు షౌకత్ ఆలీ, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తే లక్ష్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్: నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని అభివృఎద్ధి చేయడమే లక్ష్యమని మహీంద్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి తెలిపారు. సుస్థిర భవిష్యత్తును నిర్మించాలన్న ఉద్దేశంతో హైదరాబాద్లోని మహీంద్రా యూనివర్శిటీ ప్రాంగణంలో మహీంద్రా యూనివర్శిటీ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ), ప్రీ – ఇంజనీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఎస్ఐ) ఈ రోజు ఒక అవగాహనా ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నిర్మాణ, ఇంజనీరింగ్ విద్యలో అత్యుత్తమ స్థాయిని సాధించడానికి ఈ ఒప్పందం కీలకమైన దశను సూచిస్తుందన్నారు. ఈ సందర్భంగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) డైరెక్టర్ జనరల్ పీ మధుసూధన రెడ్డి మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం స్థిరమైన భవిష్యత్తుకు సూచిక అన్నారు. ఈ కలయిక ఆవిష్కరణల వైపు నడిపించగలదన్నారు. నిర్మాణ పరిశ్రమ అవసరాలు తీర్చగలమన్నారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఐ అధ్యక్షులు ప్రసాద్, సీఐఐ తెలంగాణ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఎన్ఏసీ డైరెక్టర్ ఇంజి ఎం రాజి రెడ్డి, మహీంద్రా యూనివర్సిటీ అసిస్టెంట్ డీన్ విశాలాక్షి తలకోకుల, మహీంద్రా యూనివర్సిటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ హరి ప్రసాద్, విశిష్ట అతిథులుగా మహీంద్రా విశ్వవిద్యాలయం స్కూల్ ఇన్నోవేషన్ డీన్ ప్రొఫెసర్ బీకే చక్రవర్తి, ఎన్ఏసీ సీనియర్ ఫ్యాకల్టీ మురళీధర్, ఇన్వెంటా ఎండీ సత్యన్నారాయణ, జేఎన్టీయూ ఎమెరిటస్ ప్రొఫెసర్ కామేశ్వరరావు, కిర్బీ వీపీ డాకయ పద్మజ గోకరాజు, ధ్రూఎమటరు ఎండీ రాజ్ కుమార్, ఎడ్యుటెక్ ఎండీ సురేష్ కొవ్వూరి, పీఎస్ ఐ సెక్రటరీ రామ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్య సమస్యల కారణంగా

# జన్మదిన వేడుకలకు దూరం

### నియోజకవర్గ ప్రజల ప్రేమభిమానాలకు ధన్యుని

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలు,అభిమానుల,పార్టీ నాయకులమరియు కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్ష,కార్యవర్గ సభ్యుల ప్రేమాభిమానాలకు ధన్యుణ్ణి అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దీవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గత 32 సంవత్సరాలుగా నన్ను మీ ప్రేమాభిమానాలతో ఆదరించి, అభిమానించి ప్రతిసారి నా పుట్టినరోజుకు వచ్చిఆశీర్వదించి, అభిమానిస్తున్నందుకు ఇంతటి అభిమానాన్ని చేరగొన్నందుకు సర్వతా కృఎతజ్ఞతుడై ఉంటాను.ఇంతటి అభిమానాన్ని చురగొనందుకు ఇది నా పూర్వజన్మ సుకృఎతంగా భావిస్తాను. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది. కానీ ఈ సంవత్సరం నా పుట్టినరోజు మీ అందరి సమక్షంలో నిర్వహించాలని అనుకున్నా కానీ,నా అనారోగ్య కారణాల రీత్యా అది విరమించుకోవడం జరిగింది.నిన్న ఒక్కరోజు అసెంబ్లీ లో పాల్గొనడానికి బయటకు వచ్చినందుకు మళ్లీ జ్వరం రావడం జరిగింది. అందుకు అన్యతగా భావించకుండా మీ అందరి అభిమానం,ప్రేమ,ఆప్యాయత ఇలాగే ఉండాలని కోరుకుంటూ సర్వత మీకు అందరికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.



## సమగ్ర ఆరోగ్య బీమాలో పెట్టుబడి ఉత్తమం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : విదేశాలలో నివాసం ఉండే (ఎన్ఆర్ఐ) వారు భారతదేశంలో సమగ్ర ఆరోగ్య బీమాలో పెట్టుబడి పెట్టడం ఉత్తమమని పాలసీబజార్ హెల్త్ ఇన్సూరెన్స్ హెడ్ సిద్ధార్థ్ సింఘాల్ పేర్కొన్నారు. ఇది ఎన్ఆర్ఐలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. భారతదేశంలో శాశ్వతంగా స్థిరపడాలని ప్లాన్ చేస్తున్నప్పుడు తమకు కవరేజ్ మాత్రమే అవసరమని చాలామంది నమ్ముతారన్నారు. కానీ ఇది పూర్తిగా కచ్చితమైనది కాదన్నారు. అయితే, కుటుంబాన్ని చూసేందుకు వచ్చే సాధారణ సందర్శనల కారణంగా.. ఎన్ఆర్ఐలు వైద్యపరమైన అత్యవసర పరిస్థితుల నుంచి ఆర్థికంగా రక్షించబడతారని తెలుసుకోవాలన్నారు. తగిన కవరేజీతో సమగ్ర ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడం చాలా అవసరమన్నారు. యూఎస్ఏ, యూకే, సింగపూర్ తదితర దేశాలతో పోలిస్తే భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తక్కువగా ఉంటాయన్నారు. ఔట్ పేషెంట్ డిపార్ట్మెంట్ (ఓపీడీ) అనేది ఆరోగ్య సమస్యల సమయంలో, రోగనిర్ధారణ, సాధారణ తనిఖీలు, చిన్న శస్త్రచికిత్సలు, వివిధ చికిత్సల సమయంలో ఆసుపత్రి ఖర్చులలో ముఖ్యమైన భాగం అన్నారు. ఆసుపత్రిలో ఒక విభాగం ఓట్ పేషెంట్ డిపార్టమెంట్ అన్నారు. ఇక్కడ రోగులు ఆసుపత్రిలో చేరకుండానే వైద్యుడిని సంప్రదించడం, చికిత్స పొందడం జరుగుతుందన్నారు. యూఎస్ఏలో డాక్టర్ ను సంప్రదించాలంటే రూ. 4,800 – రూ. 6,000, యూకేలో రూ.10,559 –రూ. 21,119, భారతదేశంలో రూ. 3000 – రూ.5000 మాత్రమే అవుతుందన్నారు. యూఎస్ఏలో ఎంఆర్ఐ రూ. 24,391– రూ. 73,174, యూకేలో రూ. 41,691, అయితే భారతదేశంలో రూ. 1500 నుంచి రూ. 25000 అవుతుందని తెలిపారు. అధిక ఆదాయ దేశాలలో నివసిస్తున్న ఎన్ఆర్ఐలు భారతదేశంలో ఉన్న వారి కంటే 50 నుంచి 60 శాతం ఎక్కువ ప్రీమియంలను ఎదుర్కోవచ్చని తెలిపారు. ఎన్ఆర్ఐలు చాలా కాలం పాటు దేశానికి దూరంగా ఉన్నప్పుడు అలెర్జీలు, ఫ్లూ వంటి ఆరోగ్య సమస్యలకు తరచూ గురవుతారన్నారు. అందువల్ల, సమగ్రమైన ఆరోగ్య సంరక్షణ ఇచ్చే ఔట్ పేషెంట్ డిపార్ట్మెంట్ కవరేజీతో కూడిన ఆరోగ్య కవర్ను కొనుగోలు చేయడం కీలకమన్నారు. తక్షణం రోగి చికిత్సకు భరోసా ఇస్తారన్నారు. ఈ ప్లాన్లు గైనకాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, ఆప్తాల్మాలజీ, ఫిజియోథెరపీ, న్యూట్రిషనిస్టతో సహా శారీరక నిపుణులతో సంప్రదింపులు కలవన్నారు. రక్త పరీక్షలు, మల పరీక్షలు, సీటీ స్కాన్లు, ఎక్స్– కిరణాలు, సోనోగ్రఫీ, ఎంఆర్ఐ స్కాన్లు వంటి పరీక్షల ఖర్చులను రీయింబర్స్ చేస్తుందన్నారు.

## జవ్వాది అనిల్‌కుమార్‌కు వీర తెలంగాణ అవార్డు

జవ్వాది అనిల్‌ను సత్కరిస్తున్న ఎస్బీఐ లైఫ్ జోనల్ డైరెక్టర్ శ్రీ వాత్సవ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీమా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని ఎస్బీఐ లైఫ్ జోనల్ డైరెక్టర్ శ్రీ వాత్సవ అన్నారు. గురువారం బంజారాహిల్స్లోని ఓ హోటల్లో ఉత్తమ సేవలతో పాటు మంచి ప్రతిభ కనబరిచిన ఎస్బీఐ అడ్వయిజర్లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వినియోగదారుల స్థితిగతులకు తగినట్లు అడ్వయిజర్లు వారికి సరిపోయే విధంగా బీమా కల్పించడంతో పాటు ఏదైనా అనుకోని ఘటనలు చోటు చేసుకున్నప్పుడు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ టాపర్గా నిలిచిన ఎస్బీఐ సీనియర్ అడ్వయిజర్ జవ్వాది అనిల్కుమార్ను ఆయన వీర తెలంగాణ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని భవిష్యత్లో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లైఫ్ తెలంగాణ రీజినల్ డైరెక్టర్ అభిషేక్ ముజేందర్, రీజినల్ మేనేజర్ వంశీధర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్.బి.టి నగర్ లో గల శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక బస్తీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **మేజర్ న్యూస్; హైదరాబాద్**

# పార్టీలో చేరినవారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



## ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షావుల్లర్స్ కాలనీ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ యువత చూవు కాంగ్రెస్ వైవు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై చాలా మంది బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. మహిళలు పెద్ద ఎత్తున చేరడం సంతోషంగా ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని, ఒక వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు, అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. వివేకానంద నగర్ డివిజన్ అభివృాఎద్ధి అందరం కలిసి సమిష్టి కృాఎషి చేయాలని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృాఎష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేసారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన నాయకులు సురేష్ , గణేష్, సాయి, సైదులు, సందీప్, బండ సాయి, చందు ,మనోజ్, శ్రీనివాస్, విజయ్, నిఖిల్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## లాల్‌దర్వాజా శ్రీసింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాలను

# ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

## ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్‌దర్వాజా శ్రీసింహవాహినీ మహంకాళి అమ్మవారి దేవాలయం,హరిబౌలిలోని అక్కన్న-మాదన్న దేవాలయంలో జూలై,28వ తేదిన ఆదివారం జరిగే బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా వివిధ శాఖల అధికారులు పకడ్బందిగా తగిన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. గురువారం లాల్‌దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయం ముందు పోలీసు,రెవెన్యూ,విద్యుత్,ఆర్. అండ్ బి.,వైద్య,మున్సిపల్,అగ్నిమాపక శాఖ అధికారులతో,మహంకాళి దేవస్థానం,శ్రీఅక్కన్న మాదన్న దేవాలయం హరిబౌలిలో జూలై,28వ తేదిన జరుగు బోనాలు,శాంతి కళ్యాణం,కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ బోనాల సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని,ఏలాంటి ఆవాంఛనీయమైన సంఘటనలు,తోపులాటలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షించాలనాని,ఆర్.అండ్ బి..శాఖ భక్తులకు ఇబ్బందులు కలుగ కుండ బ్యారికేట్స్‌ను ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్లు,వైద్య శాఖ అధికారులు,అంబులెన్స్‌లు సిద్దంగా ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ రెప్పపాటుకూడ కరెంటు పోకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని,సి.పి.కెమెరాలద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలని,బల్దియా అధికారులు,దేవస్థానం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆమె సూచించారు. బోనాలు,ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్, దేవాదాయ శాఖ ,సమాచార శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, సౌత్ జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలో ముఖ్య అతిథులు ప్రత్యేకంగా లాల్‌దర్వాజాలోని శ్రీసింహవాహిని మహంకాళి దేవాలయంలో కొలువైన అమ్మవారిని, శ్రీ అక్కన్న,మాదన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బ్రెయిన్ ఫీవర్‌పై అప్రమత్తంగా ఉండాలి



కాప్రా,మేజర్ న్యూస్. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి రఘునాథ్ స్వామి కుషాయిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం జపనీస్ ఎన్సెఫాలిటిస్ వ్యాక్సిన్‌ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మల్లీశ్వరి,తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా బ్రెయిన్ ఫీవర్ అని పిలిచే జపనీస్ ఎన్సెఫాలిటిస్ (జేఈ) దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని రఘునాథ్ స్వామి తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఈ టీకా జూలై 25, 2024 నుండి ఆగస్టు 15, 2024 వరకు అందుబాటులో ఉంటుందన్నారు, తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సమీపంలోని అంగన్వాడీ కేంద్రాల్లో టీకాలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి కుషాయిగూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యల సాధన కోసం

# ఈనెల 30న మౌన దీక్ష

## పెన్షనర్ల సంఘం ఛైర్మన్ కె. లక్ష్మయ్య



హైదరాబాద్ మేజర్ న్యూస్: గురువారం ఉదయం తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సి. రాష్ట్ర కార్యవర్గ సమావేశం బి.పి.సి.ఇ. భవన్ హన్మాన్ టేకిడి, హైదరాబాదు నందు కె. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. వివిధ జిల్లాలు, ప్రాంతాల నుండి వచ్చిన కార్యవర్గ సభ్యులు తేది 15-07-2024 రోజు జిల్లాలలో జరిగిన నిరసన కార్యక్రమము, రివ్యూ చేస్తూ అధిక సంఖ్యలో పాల్గొన్న పెన్షనర్లకు, జిల్లాల బాధ్యులకు, వివిధ సభ్య సంఘాల నాయకులకు ధన్యవాదములు తెలిపినారు. పెన్షనర్ల నోటీసు, ఉద్యమము, వినతులు, ప్రభుత్వ పక్కన పెట్టడం పట్ల సభ్యులందరూ ముక్తకంఠంతో నిరసనను తెలియపరచినారు. జె.ఎ.సి. రెండవ దశ పోరాటంలో తేది 30-07-2024 ఇందిరాపార్క్ మౌనదీక్ష లో ఎక్కువ మంది పెన్షనర్లు పాల్గొని విజయవంతం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. చలో ఇందిరాపార్క్ పెన్షనర్ల మౌన దీక్ష పేరుతో పోస్టర్ను జె.ఎ.సి. నాయకులు ఆవిష్కరించి రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్లు పాల్గొనేలా ప్రచారం గావించాలని కోరారు. కార్యక్రమములో ఛైర్మన్ లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ టి. శుభాకర్ రావు, రాజేంద ప్రబాబు, భరత్ రెడ్డి, యం.ఏ. కరీం, తులసి సత్యనారాయణ, అనిల్కుమార్, శివశర ణప్ప, పెద్ది రమేష్, యాదగిరి, జనార్ధన్ భట్, జ్ఞానేశ్వర్, కృాఎష్ణప్రసాద్, చిదంబర మూర్తి గారలు మొదలగు సభ్యులు పాల్గొని ఉద్యమానికి మద్దతు పలికారు.

## వంద శాతం సిల్కు వస్త్రాల వేదికగా

# ఇండియన్ సిల్క్ గ్యాలరి ఏర్పాటు



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : సిల్క్, కాటన్, లెనిన్ వస్త్రాల్లో వందశాతం నాణ్య తకు వేది కగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ - నిలుస్తుం దని, చేనేత కళాకా రులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగ దారులకు శ్రీనగర్ కాలనీలో అందించే చిరునా మాగా తాము ఈ ఎగ్జిబిషన్ ను సత్యసాయి నిగమాగమంలో శని వారం నుండి ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు వినయ్ కుమార్, శ్రీనివాసరావు లు పేర్కొన్నారు. గురువారం శ్రీనగర్ కాలనీలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎగ్జిబిషన్కు సంబందించిన పోస్టరు ఆవిష్కరించారు. వివాహాది శుభకార్యాలకు, బోనాలు, వరలక్ష్మీవ్రతాలకు ప్రత్యేక వస్త్రాలను, అంతేకాకుండా దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చెందేరి, కోల్కటా, ఉప్పాడ, జమ్దాని, కాంత, బెనారస్, గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్, కాశ్మీరితో పాటు పలు ప్యాన్సీ డిజైనరీ, వస్త్రాఫ్యాగ్లోల్డ్ ఆభరణాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఆగష్టు 5వరకూ ఉదయం 9 నుండి రాత్రి 10వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్. హైదరాబాద్లోని యూసుఫ్ గూడ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన 1వ ఇంటర్నేషనల్ మార్టియల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ షాలిన్ టైగర్స్ కుంగఫు ఫెడరేషన్ వారు నిర్వహించిన పోటీలో మేడ్చల్ మల్కాజ్గిరి మౌలాలి, హెచ్.బి కాలనీకి చెందిన మదర్ థెరిసా హై స్కూల్ మైదానంలో కరాటే శిక్షణ పొందుతున్న లయన్ ఆఫ్ జూడ మార్టియల్ ఆర్ట్స్ ఆర్గనైజషన్ ఇంటర్నేషనల్ విద్యార్థులు ప్రతిభ చాటి పథకాలు సాధించినట్లు కోచ్ గ్రాండ్ మాస్టర్ అండ్ ఫౌండర్ ఆర్. ప్రశాంత్ మెల్కిజెడ్రక్ తెలిపారు. ఈ కరాటే ఛాంపియన్షిప్ లో 18 మంది విద్యార్థులు పాల్గొని బంగారు పథకాలు సాధించినట్లు కోచ్ తెలిపారు